# ‘నీలోకి నువ్వు తొంగి చూడు!’

## కవిత – సత్యం మందపాటి

ఈ జరుగుతున్న కథంతా మాయంటావా? మిధ్యంటావా?
ఈ విశ్వంలోని ఓ పరమాణువా! మరి నువ్వేమంటావ్?

నీ పుట్టుక చచ్చేంత నిజం!
మరణం నీ జననమంత సహజం!

కాకపోతే ఈ మధ్యలో నీకెందుకింత మధనం?
నీతో వస్తుందా పదవీ వ్యామోహ నల్లధనం?

ఎందుకీ కుల మత కుమ్మక్కుల రాజకీయ బులపాటం!
ఎక్కడిదీ మనిషిని మనిషే పీక్కు తినే అనర్ధ ఆరాటం!

ప్రతిసారీ బయటికి చూస్తే కనపడేవన్నీ నీ ఆశల రంగుల కలలు!
ఒక్కసారి నీలోకి నువ్వే తొంగి చూడు, కనిపిస్తాయి ఆ జీవన సత్యాలు!

*   *   *